| 16. | 85 | వర్షం |
| 17. | 80 | వర్షం |
| 18. | 78 | ----- |
| 19. | 69 | ----- |
| 20. | 58 | ----- |
| 21. | 80 | ----- |
| 22. | 80 | ----- |
| 23. | 74 | ----- |
| 24. | 80 | [illegible] |
| 25. | 89 | వర్షాలు |
| 26 | 50 | ----- |
| 27 | 51 | ----- |
| 28 | 55 | ----- |
| 29 | 60 | ----- |
| 30 | 90 | [illegible] |




[illegible]

వచ్చుడు ఈ పరిధిలంటాయి ఆ తెరలో ప్రతి ఫలిస్తాయి. వాటిని తిరిగి అదే కన్ను గ్రహించ దంవల్ల మనకు అవి దృగ్గోచరమగును.

### జీవకాంతి కణాలు

అక్యూస్కోప్ పరికరముల్లో వేసు కొన్న జీవకాంతి కణాలనే మనం ఈ స్కోపులో డాటాగా తీసుకోవాలి. శరీరంలోని జీవరసాయన క్రియల్లో జన్మించే ఈ జీవకాంతి కణాలు కంటిపైకి ప్రసరించే కన్నీటి పదార్థము ద్వారా కనుగ్రుడ్డును చేరునప్పుడు మనకు అక్యూస్కోపు ద్వారా కనిపిస్తాయి. వీటిలో కొన్ని కాంతివంతముగా మెరుస్తూ మహావేగముతో ఆత్మ భ్రమణం చేస్తుంటాయి. మరికొన్ని కాంతిహీనముగా మందకొడిగా ఉంటాయి. అప్పుడే పుట్టిన కణాలు జీవకాంతిని శక్తిని ఎక్కువగా కలిగి యుండటం వల్ల కాంతివంతంగా మెరుస్తూ భ్రమిస్తూండగా, కాలక్రమేణా ఇవి తమలోని జీవకాంతిని, శక్తిని కోల్పోతూ కాంతిహీనంగా మందకొడిగా మారుతుంటాయి. చివరకు ఇవి మృత జీవకణాలుగా కంటినుండి స్రవించు పదార్థంలో పాటు విసర్జించబడును. ఈ కణాలను చూచేటప్పుడు వీటి మధ్యన కేంద్రకము ఉండటం, దాని చుట్టూ ఒకదానిమీద ఒకటిగా తెలుపు నలుపు వృత్తాకారవలయాలు ఉండటాన్ని మనం గమనించవచ్చు.

### డాటా సేకరణ

అక్యూస్కోపులో కన్పించే ఈ జీవకాంతి కణాలను రోజూ వాటిపై దృష్టిగా రెండు కన్నుల ద్వారా చూస్తూ లెక్కిస్తూ ఉండాలి. ఒక రోజంతటిలోను అలా లెక్కించి ఆ రోజువారు కణాల సంఖ్య సుమారు ఎంత ఉందో సరాసరి అంచనా వేయాలి.

ఉదాహరణకు ప్రొద్దుట వేసిన పరిశీలనల్లో ఒక కంటిలో 12 కణాలు కన్పించాయి అనుకొందాము. తిరిగి రెండవ కన్ను ద్వారా చూచినపుడు 18 కణాలు కన్పించాయి అనుకొందాము. పెద్ద సంఖ్యయైన 18నే పరిగణలోకి తీసుకోవాలి తప్ప చిన్న సంఖ్యయైన 12ను పరిగణలోనికి తీసుకోరాదు, 18తో కలిపి లెక్కించరాదు.

మరలా అదే రోజు మధ్యాహ్నం చేసిన పరిశీలనల్లో ఒక కంటిలో 5 కణాలు, వేరొక కంటిలో 16కణాలు కన్పించాయి అనుకొందాము. ప్రొద్దుట కన్పించిన పెద్ద సంఖ్య 18నే పరిగణలోకి తీసుకోవాలి తప్ప ఈ చిన్న సంఖ్యలైన 5 లేదా 16లను పరిగణలోకి తీసుకోరాదు. 18తో కలిపి లెక్కించరాదు. మరలా అదే రోజు సాయంకాలం పరిశీలనల్లో ఒక కంటిలో 80, వేరొక కంటిలో 48 కణాలు కన్పించాయి అనుకొందాము. పెద్ద సంఖ్యయైన ఈ 80నే పరిగణలోకి తీసుకోవాలి తప్ప ప్రొద్దుట పెద్ద సంఖ్య యైన 18 గాని, సాయంకాలం కన్పించిన 48ను గాని పరిగణలోకి తీసుకోరాదు మరియు 80తో కలిపి లెక్కించరాదు. ఈ 80యే ఆ రోజునాటి డాటా నెంబరు ఈ విధంగా డాటాను సేకరించే పరిశీలకుడు తన స్వయం శక్తితో ఒక రోజునందు కణాల సంఖ్య ఎంత స్థాయిలో ఉన్నదనే విషయాన్ని అంచనా వేయాలి. ఇది ఆ రోజునాటి డాటాగా పరిగణించబడును.

### విశ్లేషణ

ఇలా సేకరించిన డాటాకు వాతావరణ మార్పుకు సంబంధం ఉండటే విషయాన్ని మీరు చాలా సులభంగా తెలుసుకోవచ్చు. సంఖ్యా పట్టికలో చూపినట్లు ఏ రోజువారు లభించిన డాటానే ఆ రోజు తేది ఎదుట నమోదు చేస్తూ ఉండండి. మరియు అదే రోజున దేశంలో సంభవించిన వాతావరణ విశేషాలను కూడా ఆ రోజు తేది ఎదుటే నమోదు చేస్తూ ఉండండి. ఇలా ప్రతి రోజు కొన్ని రోజులపాటు విశ్లేషణ చేసి చూస్తే మీకు ఒక అద్భుత విశేషం తెలుస్తుంది. అదేమిటంటే ప్రకృతిలో వాతావరణ మార్పు సంభవించిన తేదీకి సుమారు 18 రోజుల ముందు తేదీనాడు కణాల సంఖ్య ఎక్కువగా ఉండటాన్ని మీరు గమనిస్తారు. అనగా కణాల సంఖ్య ఎక్కువగా కన్పించిన తేదీ నుండి సుమారు 18 రోజుల తరువాత వాతావరణ మార్పు సంభవించటం మీకు కన్పిస్తుంది.

దీనికి మంచి ఉదాహరణ చూద్దాము. సెప్టెంబరు నెలనాటి డాటా విశ్లేషణ పట్టిక చూడండి సుమారు 13వ తేదీ ప్రాంతంలో కణాల సంఖ్య హెచ్చుస్థాయిలో నమోదు అయ్యింది. దానికి తగినట్లుగా 18 రోజుల తరువాత ప్రాంతంలో దక్షిణ భారతంలో వర్షాలు బాగానే పడ్డాయి. భూకంపం కూడా వచ్చింది. మీరు కూడా చేసి చూస్తే ఎన్నో అద్భుత విశేషాలను గమనిస్తారు.

ఇప్పుడు గ్రాఫును తయారు చేసే విధానాన్ని గూర్చి తెలుసుకుందాము.

### గ్రాఫ్ తయారు

ఒక సంవత్సరమునకు సరిపడే గ్రాఫ్ తయారు చేయుటకై 365 మి.మీ. ల పొడవు 150 మి.మీ. ల వెడల్పు గల గ్రాఫ్ తీసుకోవలెను. గ్రాఫ్ క్రింద భాగాన్ని 'Date of Anticipation' గా గుర్తించవలెను. ఇందులో ఒక్కొక్క మి.మీ.ను ఒక్కొక్క తేదీగా విభజిస్తూ ఎడమ నుండి కుడివైపుకు జనవరి 1వ తేదీ నుండి డిసెంబరు 31వ తేదీ వరకు తేదీలను నెలలను సంవత్సరమును గుర్తించవలెను. (లేదా మీరు ప్రారంభించిన తేదీ మొదలుకొని మరుసటి సంవత్సరమునందలి అదే నెలలోని అదే తేదీకి వెనుకటి తేది వరకు)

గ్రాఫు పై భాగాన్ని Date of anticipation గా గుర్తించవలెను. ఇందులో

కూడా ఒక్కొక్క సి.సి. ను ఒక్కొక్క తేదీగా విభజిస్తూ ఎడమ నుండి కుడివైపుకు జనవరి 19వ తేదీ నుండి, మరుసటి సంవత్సరం జనవరి 18వ తేదీ వరకు తేదీలను నెలలను, సంవత్సరాలను గుర్తించవలెను. లేదా Date of prediction లో ప్రారంభించిన తేదీ నుండి 18 రోజుల తరువాత వచ్చే 19వ రోజునాటి తేదీ మొదలుకొని మరుసటి సంవత్సరంలోని ముందు ఉదహరించిన తేదీ వెనుకటి తేదీ వరకు.)

ఇక్కడ గమనించవలసినదేమిటంటే - మనం సంవత్సరమునకు సరిపడా గ్రాఫును తయారుచేసుకోవచ్చు. లేదా 6 నెలలకు సరిపోయే గ్రాఫు లేదా నెలకు సరిపోయే గ్రాఫు తయారుచేసుకోవచ్చు. అలాగే ఏ తేదీనుండైనా గ్రాఫు ప్రారంభించవచ్చు. అయితే గమనించవలసిన ముఖ్య విషయమేమిటంటే Date of prediction లో ఉదహరించిన తేదీ మినహాయింపైన ఉన్న Anticipation లో ఈ తేదికి 18వ రోజు తరువాత వచ్చే 19వ రోజు నాటి తేదీని ఉదహరిస్తూ ఉండాలన్నమాట. (ఇలా నిర్ణయించడానికి కారణం ఏమిటంటే - మనకు ప్రకృతి మార్పు ప్రారంభమవ్వటానికి అది పైకి పెక్టాక్యులరించటానికి సుమారు 18 రోజుల వ్యవధి పడుతుందని ముందు వివరించాము కదా!)

ఇక గ్రాఫ్ ఎడమవైపు భాగాన్ని Record of cells గా గుర్తించవలెను. ఒక్కొక్క సి.సి.ను ఒక్కొక్క సెల్గాంతి కలంగా చూపిస్తూ క్రిందినుండి పైకి 150 cells ను గుర్తించవలెను.

గ్రాఫ్ కుడి భాగాన్ని వాతావరణ విభాగము చూపికగా గుర్తించుకోవచ్చు.

### రికార్డింగ్

పిప్పెట్టు ద్వారా రంటపైనున్న కణాల సంఖ్యను లెక్కిస్తూ, ఆ రోజువాడు లభించిన కణాల సంఖ్యను, అదే రోజు తేదీవద్ద ఆ కణాల సంఖ్యకు సమానమైన సి.సి. వద్ద (క్రిందినుండి పైకిగలవి) ఒక చుక్క ఉంచండి. రెండవరోజు వాడు లభించిన కణాల సంఖ్యకు సమానమైన సి.సి. వద్ద (క్రింది నుండి పైకి గలవి) వేరొక చుక్క ఉంచండి. ఇప్పుడు వెనుకటిరోజునాటి చుక్కను, ముందురోజు నాటి చుక్కను కలుపుతూ సరళరేఖను గీయవలెను.

ఇదే రీతిలో ప్రతిరోజు కణాల సంఖ్యను సేకరిస్తూ గ్రాఫ్పై నమోదు చేయవలెను.

### ఫోర్కాస్ట్

ఈ గ్రాఫ్ మనకు 18 రోజులముందు సంభవించబోయే తుఫానులను, భారీవర్షాలను మరియు భూకంపాలను సూచిస్తుంది. గ్రాఫ్పై వాతావరణ ప్రకృతి మార్పులకు అనుగుణంగా పెరుగుదల తగ్గుదలగా ప్రయాణిస్తూ ఉంటుంది. ప్రకృతి మార్పు సమయాల్లో హెచ్చు స్థాయిలో ప్రయాణిస్తూ ప్రకృతి మార్పులేని సమయాల్లో పడిపోతుంది.

గ్రాఫ్పై 1 నుండి 25 సెల్స్కు పైగా నమోదు అయ్యినప్పుడు సుమారు 18 రోజుల తరువాత వాతావరణం పొడిగా యుంటుంది.

గ్రాఫ్పై 60 నుండి 100కు పైబడి 150 (లేదా అంతకు మించిపోతూ) సెల్స్ నమోదు అయిన, సుమారు 18 రోజుల తరువాత భయంకరమైన తుఫాను లేదా భారీవర్షాలు లేదా భూకంపము వంటి ప్రకృతి వైపరీత్యం సంభవించబోతోందన్న మాట.

### ఆఖరు మాట

ప్రజలందరూ అతి సులభమైన ఈ స్కేలును ఉపయోగించుకొని ప్రకృతిలో సంభవించే తుఫానులు మొదలగు ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే కనిపెట్టమని కోరుచున్నాను. వీరి ముఖ్యముగా దీనిని మరింత అభివృద్ధిచేసి ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసి మానవ కళ్యాణముకు తోడ్పడమని కోరుచున్నాను. ★

అభిప్రాయాలు తెలియజేయండి

ఆంధ్ర ప్రదేశ్ పత్రికలో ప్రచురితమవుతున్న వ్యాసాలు, గేయాలు, ఇతర అంశాలపై మీ అభిప్రాయాలను ఈ క్రింది చిరునామాకు తెలియజేయండి.

సంపాదకుడు
ఆంధ్ర ప్రదేశ్
సమాచార, పౌర సంబంధాల శాఖ
సమాచార భవన్, ఎ.సి. గార్డ్స్,
హైదరాబాదు – 500 028.

42

శాస్త్రపరిశోధన

# బ్రహ్మాండ స్వరూపము

జి.ఆర్. ఇర్లపాటి

స్వయంకృషితో అనేక అంశాలపై పరిశోధనలు జరిపి అద్భుతమైన ఫలితాలు సాధించిన మరుగునపడ్డ శాస్త్రవేత్త శ్రీ జి.ఆర్. ఇర్లపాటి. వాతావరణ పరిస్థితులపైన, తుపానుల రాకను 18 రోజుల ముందుగానే పసిగట్టడంపైనా ఈయన చేసిన పరిశోధనలు విశ్వవిద్యాలయాల, ప్రభుత్వాల ప్రశంసలు అందుకున్నాయి. సృష్టి ఆవిర్భావం, నిర్మాణాలవంటి అత్యంత క్లిష్టమైన అంశాలపై తాను చేసిన అద్భుత పరిశోధనను సామాన్యులు సులభంగా తెలుసుకునేలా తన సిద్ధాంతాన్ని ఈ వ్యాసంలో వివరించాడాయన.

## పీఠిక

## విశ్వధారాలు

(origin) (structure) (Nature) (evolution) (Great Mystery)

43



## అవరోహణ సృష్టి

## ఆరోహణ సృష్టి


44

నిర్మాణ ధర్మాలు

త్రివిధ ఆవేశ కణాలు

కేంద్రక వివృత్తి

వివిధ భారాల ఒకే సృష్టి

బ్రహ్మాండ రహస్యము

ఆంధ్ర ప్రదేశ్ 39 సెప్టెంబరు'94

64

శాస్త్ర పరిశోధన

# భూకంపాలను ముందుగా పసిగట్టే జియోస్కోపు

జి.ఆర్. ఇర్లపాటి



జియోస్కోపు ప్రత్యేక నిర్మాణం (స్థూల పద్ధతి)

### ఆవిష్కరణ

ప్రకృతి వైపరీత్యాలన్నింటిలో కల్లా అతి భయంకరమైనది భూకంపము. ప్రపంచదేశాలకు భూకంప వినాశన బెడద చాలా తీవ్రంగా ఉన్నది. మనదేశంలో కూడా భూకంపాలు గతంలో సంభవించి ఎంతో నష్టాన్ని కలుగచేశాయి. ముఖ్యంగా 1993లో మహారాష్ట్రలో వచ్చిన భూకంపం వల్ల అనేక వేల మంది చనిపోయారు.

భూకంపాలను 12 గంటల నుండి 18 గంటల ముందుగానే హెచ్చరించే జియోస్కోపు అనే పరికరాన్ని నేను 1990 దశకం ప్రారంభము లోనే రూపకల్పన చేశాను. భారతదేశం భవిష్యత్తులో భూకంపం వల్ల తీవ్రంగా నష్టపోతుందని గమనించిన నేను భూకంపాలను హెచ్చరించే ఈ పరికరాన్ని రూపకల్పన చేయడం జరిగింది. అయితే ఇది సరైన ఆదరణను నోచుకోలేక పోయింది.

దానికి ప్రతిస్పందించిన నాటి కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి నేటి ఉపరాష్ట్రపతియైన కె.ఆర్. నారాయణన్ గారు ఈ జియోస్కోపును అభివృద్ధి చేయవలసిందిగా ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరిగింది.

అంతేగాకుండా 1989లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా హైదరాబాదులోని జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ వారిని ఈ పరికరం అభివృద్ధి చేయడానికి ప్రోత్సాహాన్ని కల్పించమని ఆదేశించింది.

1991లో భారత వాతావరణశాఖ వారు ఈపరికరం విషయమై కొంత శ్రద్ధ చూపించి నారు. ఏమైనప్పటికీని ఈ జియోస్కోప్ పరికరం సరైన ఆదరణకు నోచుకోలేక పోయింది.

అయితే ఈ పరికరాన్ని ప్రభుత్వమే ప్రోత్సహించనవసరం లేదు. సామాన్య ప్రజలు కూడా సులభంగా దీనిని నిర్మించుకొని భూకంపాల రాకను గుర్తించవచ్చు. ఆ ఉద్దేశ్యముతోనే ప్రస్తుతం జియోస్కోపును "ఆంధ్రప్రదేశ్" పత్రిక ద్వారా ప్రకటిస్తున్నాను. మన రాష్ట్రం కూడా భూకంపానికి గురయ్యే అవకాశాలను కల్గియున్నది. కాబట్టి ప్రతి ఒక్కరూ జియోస్కోపును ఉపయోగించుకొని భూకంపాల రాకను ముందుగానే గుర్తించ గలరు.

జియోస్కోపును వివరించే ముందు ఒక యదార్థ సంఘటన గురించి చెప్తాను. హైదరాబాదు నందు క్రొత్తగా చేరిన రోజులు. నాకు సహజంగా పరిశోధనాసక్తి కాబట్టి నేను ఎక్కడ ఉన్నా బావి యున్న ఇంటినే అద్దెకు తీసుకొంటాను. ఆ బావినే జియోస్కోపుగా మలచుకొని భూమి లోని మార్పులను గమనించటం నాకు అలవాటు. (బావినే జియోస్కోపుగా ఎలా రూపొందించాలో ముందు తెలుసుకొంటారు.)

ఆ రోజు సెప్టెంబరు 29వ తేది 1993వ సంవత్సరము. నేను సాయంత్రానికి ఇంటికి చేరే సరికి మా ప్రక్క గదిలో అద్దెకు యుంటున్న "అనంతలక్ష్మి" అనే ఆమె ఆశ్చర్యంగా నన్ను పిలుస్తూ "చూడు అన్నయ్యా! మన గదిలో మామూలు బల్బు వేశాము కాని ట్యూబు లైటులా తెల్లగా కాంతి వస్తుంది" అంటూ ఆశ్చర్యం చూపారు. ... భార్య కూడా అవునండి మన గదిలో కాంతి ... తెల్లగా వస్తోందని ఆశ్చర్యము తెలిపారు. వారు మామూలు విద్యుత్ బల్బు ట్యూబులైటు కాంతి వస్తుందేమిటా? అని ఆశ్చర్యపోతున్నారే తప్ప అసలు విషయం వారికి తెలియదు. కొంచెం సేపటిలో భయంకరమైన భూకంపం రాబోతుందని వారికి తెలియదు. అయితే నాకు వెంటనే విషయం అర్థమైంది. తొందరగా వెళ్ళి బావిలోని నీటిమట్టం చూశాను. నీటి మట్టంలో హెచ్చుతగ్గులు లేవు. నిలకడగానే యున్నది. అప్పుడు నాకు కొంచెం మనసు కుదుటపడింది. స్థానికంగా గాక కొంచెం దూరం గానే తెల్లవారేసరికల్లా భయంకరమైన భూకంపం రాబోతోందన్న మాట. (అదేలా తెలుస్తుందో మీరు ముందు తెలుసు కుంటారు.) ప్రభుత్వానికి ఈ విషయాన్ని తెలియచేద్దామని అనుకొన్నాను. ఆ ప్రయత్నాన్ని మానుకున్నాను. ఎందుచేతనంటే ప్రయోగ ఫలితం విఫలమై ఒక వేళ భూకంపం సంభవించకపోతే కొన్ని

ఆంధ్రప్రదేశ్ 31 నవంబరు'94

సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది. అందుచేత పొసలే! జరగేదేదో జరుగుతుందని అనుకొని ఆ రాత్రంతా మేలుకొని యున్నాను.

30వ తేది తెల్లవారే సమయం 4 గంటల ప్రాంతంలో భూప్రకంపనలు రావటం, మహారాష్ట్రలో ఘోర విపత్తు సంభవించటం జరిగింది. ఈ రీతిగా నేను ప్రతిపాదించిన జియోస్కోపు అనే పరికరం ద్వారా 1993 సెప్టెంబరు 30 వ తేదీనాడు మహారాష్ట్రలో సంభవించిన భూకంపాన్ని గుర్తించడం జరిగింది.

జియోస్కోపును ఎవరైనా సులభంగా రూపొందించుకొని భూకంపాల రాకను ముందుగానే కనిపెట్టవచ్చు. ఆ సదుద్దేశ్యము తోనే ఈ వ్యాసాన్ని వ్రాయటం జరిగింది. మీరు కూడా జియోస్కోపును రూపొందించు కొంటే భూకంపాల రాకను ముందుగానే ఊహించగలరు. దీనిని స్థూల నిర్మాణ పద్ధతి, సూక్ష్మ నిర్మాణ పద్ధతి అనే రెండు రకాలతో రూపకల్పన చేసుకోవచ్చు. ఆ పద్ధతులను గూర్చి వివరంగా తెలుసుకొందాము.

## జియోస్కోపు - స్థూల నిర్మాణము

జియోస్కోపు యొక్క స్థూల నిర్మాణము చాలా సరళమైనది. ఇది ఖర్చు లేనిది. సామాన్య ప్రజలు సైతము తమ చుట్టూ యున్న అనుకూల పరిస్థితులను కొద్ది మార్చి జియోస్కోపును నిర్మించుకోవచ్చు. జియోస్కోపు యొక్క ఈ స్థూల నిర్మాణముతో భూకంపాల రాకను 24 గంటల ముందుగానే గుర్తించవచ్చు. దీనికి సాంకేతిక నైపుణ్యము ఏమీ అవసరం లేదు. నిరక్షరాస్యులు, పేద వారు సైతము ఈ జియోస్కోపును ఏర్పాటు చేసుకొని, దీని సహాయముతో భూకంపాల రాకను గుర్తించవచ్చు.

సిద్ధాంతపరంగా జియోస్కోపు స్థూల నిర్మాణ పద్ధతి ఏమిటనగా - చిన్నక్షేత్ర లోతుగల బావిని ఏర్పాటు చేసుకొనవలెను. బావిలోని నీటి ఊట సర్వదా ప్రవహిస్తూ యుండేదయితే మరీ మంచిది. బావి అడుగు భాగం నుండి భూమి ఉపరితలం వరకు మీటర్లు లేదా అడుగులలో కొలతలు గుర్తించవలెను. పై భాగమున ఒక గది నిర్మించవలెను. అనగా ఆ గదిలోనే ఈ బావి యుండాలి. గదికి కిటికీలు ఉండవచ్చు, గదికి ఒకే తలుపు లేదా ద్వారము యుండాలి. గది లోపలి గోడలను తెల్లటి సున్నం లేదా రంగును వేయాలి. గదిలోపల విద్యుత్ బల్బును మాత్రమే అమర్చాలి. మెర్క్యురీ విద్యుత్ దీపం లేదా ఫ్లోరోసెంట్ లాంప్ వంటివి అమర్చరాదు. ఫిలమెంటును కలిగి, విద్యుత్ బల్బుకు ఏ విధమైన రంగు లేదా ఫ్లోరోసెన్స్ పదార్థాలు పూయబడని పారదర్శకము, సాధారణము అయిన విద్యుత్ బల్బును మాత్రమే వాడాలి. ఈ గదిలో ఏ విధమైన విద్యుత్ పంకాలు అమర్చరాదు. ఈ గదిని అవరిస్తూ, దీనికి పైగా వేరొక గది లేదా కప్పును కట్టిన మంచిది. ఇది జియోస్కోపు యొక్క స్థూల నిర్మాణము. పటం చూడండి.

పైన వివరించబడిన జియోస్కోపు యొక్క స్థూల నిర్మాణ పద్ధతిని స్వయంగా ఏర్పాటు చేసుకుంటే మంచిది. అయితే సామాన్య ప్రజలు, నిరక్షరాస్యులు, విద్యావంతులు లేదా ధనికులు మరియు ఎవరైనా సరే తమ చుట్టూ యున్న పరిస్థితులను కొద్ది మార్పులు చేసి, జియోస్కోపును అతి సులభంగాను, లోక పద్ధతిలోను నిర్మించుకో వచ్చు. ఇలా తనకు తాముగా తయారు చేసుకొన్న "జియోస్కోపు" సహాయముతో ఏ విధమైన సాంకేతిక నైపుణ్యం అవసరం లేకుండానే భూకంపాల రాకను 12 నుండి 24 గంటల ముందుగానే కనిపెట్టవచ్చు.

ఇదెలా అనగా - ఇంటి ముందు బావిగలవారు పైన వివరించబడిన జియోస్కోపు స్థూల నిర్మాణ పద్ధతి ప్రకారము, కొద్ది మార్పులు చేర్పులు చేసుకొని జియో స్కోపును ఏర్పాటు చేసుకోవచ్చు. వారు తమ గదిలోపలి గోడలకు తెల్లటి సున్నం వేయాలి. ఫిలమెంటును కలిగి, ఏ విధమైన రంగు లేదా ఫ్లోరోసెన్స్ పదార్థము పూయబడక, పారదర్శకముగా యుండే సాధారణ విద్యుత్ బల్బును మాత్రమే అమర్చుకోవాలి. భూకంపం వచ్చేదీ లేనిది తెలుసుకోవాలనుకొనే పరిశీలన చేసే ఒక గంట ముందు నాటే విద్యుత్ పంకా మొదలగు నవి ఆపి వేసి, చుట్టూ యున్న కిటికీ తలుపు లన్నింటిని మూసివేయాలి. బావికి ఎదురుగా యున్న ద్వారం లేదా తలుపును మాత్రమే తెరచి యుంచాలి. ఈ పని లేదా ఏర్పాటు సరళమైనది, ఖర్చు లేనిది మరియు యాదృచ్ఛికముగా చేసేదే కదా! పటం చూడండి.

ఇప్పుడు పై విధంగా (అనగా ప్రత్యేకమైన లేదా తమ చుట్టూ యున్న పరిస్థితులను అనుకూలముగా మలచు కొన్నట్టి ధైన) స్థూల నిర్మాణ పద్ధతిలో నిర్మించు కొన్న జియోస్కోపు సహాయముతో భూకంపాల రాకను ముందుగానే గుర్తించే సరళమైన పద్ధతిని గూర్చి తెలుసుకొందాము.

దీనికై పరిశీలనలను నిర్ణీత సమయాల్లో చేయవలెను. ప్రత్యేకముగా స్థూల పద్ధతిలో జియోస్కోపును నిర్మించుకొంటే, పగలు రాత్రి కూడా ప్రతి గంట గంటకు లేదా అను నిత్యము పరిశీలనలు చేసుకోవచ్చు. అయితే బావిని కలిగి తమ చుట్టు యున్న పరిస్థితులను ఆధారముగా చేసుకొని స్థూల పద్ధతిలో జియోస్కోపును నిర్మించుకొంటే మాత్రము పరిశీలనలను సూర్యాస్తమయము అయ్యి చీకటి పడిన వెంటనే ఒకసారి మరియు సూర్యోదయము అయ్యే ముందు చీకటి ఉండగానే ఒకసారి పరిశీలన చేసుకోవచ్చు లేదా రాత్రంతయు పరిశీలన చేయవచ్చు.

పరిశీలకుడు విద్యుత్ బల్బు కాంతిలో గదిలోపలి గోడలు మరియు గది ఏ విధమైన కాంతి రంగులో యుంటుందో బయట నిలబడి అంచనావేసుకోవాలి. సాధారణ విద్యుత్ బల్బు కాంతి ఎరుపు పసుపు మిశ్రమమైన ఒక విధమైన తెల్లని కాంతిలో యుండటం మనం అను నిత్యం చూస్తూనే యుంటాము. అట్లా పరిశీలకుడు తమ గది

అను నిత్యము ఏ విధమైన కాంతితో యున్నదో తనకు తానుగా ఊహించుకొని మనసులో నిర్ణయించుకోవాలి. ఆ విధముగా గది వెలుపల నుండి, లోపలి నుండి గది వర్ణమును లేదా రంగును గమనిస్తూ యుండాలి.

అయితే ఏనాడైనా గది యొక్క కాంతి రంగు మారినట్లు కన్పించి, ఆ గదిలోపలి కాంతి యొక్క రంగు "వివర్ణమై పాలిపోతున్నట్లుగా అగుపించే నీలి తెలుపు రంగు" కాంతిలో కన్పిస్తే ఆ సమయంలో 12 గంటల నుండి 24 గంటలలో భూకంపము వస్తున్నట్లుగా జియోస్కోపు హెచ్చరిస్తుందని పరిశీలకుడు గమనించాలి." అనగా సాధారణ సమయాల్లో ఎరుపు పసుపు మిశ్రమమై మనమందరము అను నిత్యము చూస్తూ యుండే తెల్లని కాంతిలో కనిపించే జియోస్కోపు తెర అంటే జియోస్కోపు గది గోడలు- భూకంపము వచ్చే ముందు వివర్ణమై పాలిపోతున్నట్లు (వెలసి పోతున్నట్లు) గా అనిపించే నీలిరంగు మిశ్రమమైన తెల్లని కాంతిలో కనిపించును. ఈ కాంతి వర్ణ భేద ఫలితము ద్వారా 12 గంటల నుండి 24 గంటలలోగా భూకంపము యొక్క రాకను సూచిస్తుంది.

కొన్ని సమయాల్లో బావిలోని నీట మట్టంలో హెచ్చు తగ్గులు కనిపించవచ్చు. అనగా బావిలోని నీటిమట్టం పెరగటంగాని, తరగటంగాని చేస్తుంది. మరికొన్ని సమయాల్లో స్థిరంగా యుంటుంది. ఈ తేడాలను కూడా పరిశీలకుడు గమనించాలి. అకస్మాత్తుగా బావిలోని నీటిమట్టం పెరగటం లేదా తరగటంకూడా భూకంపం రాకను సూచిస్తుంది.

బావిలోని నీటిమట్టం అకస్మాత్తుగా తగ్గిన లేదా పూర్తిగా నీరు ఇంకి పోయిన పక్షంలో ఆ ప్రాంతంలోనే అతిభయంకరమైన భూకంపం రాబోతున్నదని జియోస్కోపు హెచ్చరిస్తుంది. ఇందువల్ల అక్కడి భూమి దానిపై నున్న గ్రామాలు, పట్టణాలు లేదా చెట్లు చేమలు కొండలు కోనలు ఏవైనా సరే



బావిని కలిగియున్న ఇల్లే జియోస్కోపు

భూమిలోకి వెళ్ళిపోవచ్చు. లేదా ఆ ప్రాంతంలోని భూమి రెండుగా చీలిపోవచ్చు. భూమిలో పగుళ్ళు ఏర్పడవచ్చు. ఆ ప్రదేశములోని భూకంప తీవ్రత హెచ్చుగా యుంటుందని పరిశీలకుడు గ్రహించాలి. అక్కడి యావత్తు సర్వనాశనమై పోతుందని గ్రహించాలి. ఎందుచేతనంటే అది భూప్రకంపన కేంద్రబిందువన్నమాట.

అట్లాగాక బావిలోని నీటిమట్టం అకస్మాత్తుగా పెరిగినపుడు భూప్రకంపన కేంద్ర బిందువు చుట్టూ యున్న ప్రాంతంలో మనం ఉన్నామని తీవ్ర స్థాయిలో భూకంపం రాబోతోందని జియోస్కోపు హెచ్చరిస్తుందన్న మాట. ఇక్కడ భూకంప తీవ్రత హెచ్చుగా యుంటుంది. పెద్ద పెద్ద భవంతులు కట్టడాలు కూలిపోతాయి. లక్షలు వేల సంఖ్యలో ప్రాణ నష్టం జరుగవచ్చు.

ఇక్కడ కొన్ని గమనికలను పరిశీలకుడు గమనించాలి. ఒక వేళ విద్యుత్ వోల్టేజి హెచ్చినా గది కాంతి మారుతుంది. ఆ సమయంలో భూకంపము వస్తుందని పరిశీలకుడు తప్పుగా నిర్ణయం తీసుకోరాదు. నిజానికి విద్యుత్ వోల్టేజి హెచ్చినపుడు గది రంగు అతి తెల్లగా ఉంటుంది. కాని గది రంగు వర్ణ విహీనమై వెల వెల బోయే నీలి తెలుపు రంగుగా యుండదు. ఈ విధమైన రంగు భూకంపం వచ్చే ముందు మాత్రమే యుంటుంది. పైగా వోల్టేజి పెరిగినపుడు విద్యుత్ బల్బు సహితము తెల్లగా ప్రజ్వరిల్లుతూ యుండి, గది రంగు మారుతుంది. అయితే భూకంపం వచ్చే ముందు గదిలోని కాంతి రంగు మారినప్పటికి బల్బు మాత్రము యధాస్థితిగానే యుంటుంది. తెల్లని కాంతితో ప్రజ్వరిల్లదు. కాని దాని నుండి వచ్చే కాంతి మిగతా సాధారణ పరిస్థితులలో యుండే కాంతికి భిన్నంగా నీలి తెలుపు రంగుగా యుంటుంది. మరియు విద్యుత్ వోల్టేజి పెరిగే దృశ్యము ప్రతీ ఇంట్లలోను యుంటుంది. ఈ విషయాన్ని కూడా పరిశీలకుడు గమనించవలసి యుంటుంది. కాని భూకంపం వచ్చే సమయంలో జియో స్కోపు గదిలోని కాంతి రంగు ఒక విధంగాను, మిగిలిన అందరి ఇండ్లలోని (బావిలేని వారివి) కాంతి వేరొక విధంగాను యుంటుంది.

ఇటువంటి ఎన్నో విషయాలను పరిశీలకుడు తన స్వయ విశ్లేషణా శక్తితో గమనించవలసి యుంటుంది. ఈ విధంగా జియోస్కోపు స్థూల నిర్మాణ పద్ధతి చాలా సులభమైనది. బావిని కలిగి యున్న వారు పై కొద్ది మార్పులను లేదా విశేషాలను పాటిస్తే జియోస్కోపుగా వారు తమ ఇంటిని మార్చుకో వచ్చునన్న మాట. ఇంకా తేలికగా చెప్పాలంటే బావిని కలిగియున్న ప్రతీ ఇల్లు ఒక జియో స్కోపు వంటిదే కదా!

ఈ జియోస్కోపు స్థూల నిర్మాణ పద్ధతి పని చేసే సూత్రంను గూర్చి ఇపుడు వివరిస్తాను. భూమి పై పొరలలో కలిగే సర్దుబాట్ల వల్ల భూకంపము వస్తుంది. ఇలా సర్దు బాట్లు జరుగటానికి భూగర్భంలో జరిగే మార్పులు కారణము. గ్రహగతుల ఆకర్షణ వికర్షణ

భూగర్భ పరిశీలనా ఎలక్ట్రానిక్ వ్యవస్థ ఇంకా అనేక విధములైన సరిక్రొత్త పద్ధతులను ఏర్పాటు చేసుకోవటం ద్వారా జియోస్కోపును మరింత అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతూ భూకంపాల రాకను, భూ గర్భంలో సంభవించే ఇతర మార్పులను ముందుగానే సునిశితంగా తెలుసుకోవచ్చు.

దీనికై ఎల్లప్పుడు సమృద్ధిగా ప్రవించే నీటి ఊట లేదా భూగర్భ జలము ఉన్న ప్రదేశాన్ని ఎన్నుకొనవలెను. మరియు అందలి భూమిలో రేడాన్ వాయు శాతం సమృద్ధిగా ఉండాలి. మరియు బావిని లోతుగా త్రవ్వుటకు వీలుగా ఉండాలి. ఇటువంటి అనుకూల పరిస్థితులు యున్నచోట పరిశోధనావసరాలకు తగినంత లోతు, వెడల్పు గల బావిని నిర్మించవలెను.

## ఎలక్ట్రానిక్ వ్యవస్థ

ఈ బావిలోనికి వేడి, నీరు మొదలగు పరిస్థితులకు చెడిపోకుండా ఉండేటి రక్షిత ఎలక్ట్రానిక్ వ్యవస్థను బావిలోపల అమర్చి భూగర్భంలో సంభవించే నీటిమట్టం హెచ్చు తగ్గులు, భూ ప్రకంపనాలు మొదలగు అనేక విషయాలను, జియోస్కోపు చాంబర్‌లో కూర్చుని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ యుండవచ్చు.

ఉదాహరణకు బావిలోతు 100 మీటర్లు ఉందనుకొందాము. బావిలోపల ముందు పేర్కొనబడిన రక్షిత గొట్టం ద్వారా, ప్రతీ మీటరుకు 1 తీగ ద్వారా బయటకు ఎర్త్ ఇవ్వవలెను. ఇలా బావి అడుగు నుండి బావి పై భాగపు అంచుల వరకు 100 తీగలను ఎర్త్ ఇవ్వవలెను.

జియోస్కోపు చాంబర్‌లో 100 విద్యుత్ బల్బుల శ్రేణిని అమర్చవలెను. ఈ విద్యుత్ బల్బుల గుండా విద్యుత్ ప్రవహించే ఏర్పాటు చేస్తూ విద్యుత్ తీగలను అనుసంధానము చేయండి. అదే విధంగా బావి మధ్యగా భూమిలోకి దిగించబడిన రక్షిత గొట్టానికి అమర్చబడి, ఎర్త్ ఇవ్వబడిన 100 తీగల చివరలను ఈ 100 విద్యుత్ బల్బుల ఋణ ధృవానికి అను సంధానము చేయవలెను.

భూగర్భంలో అన్నింటికన్నా అడుగు నున్న తీగకు సంధానము చేయబడిన విద్యుత్ బల్బుకు 1వ నెంబరు గల బల్బుగా గుర్తిస్తూ, క్రింది నుండి పైన భూమ్యుపరితలాన్న గల ఎర్త్ ఇవ్వబడిన తీగ సంధానము చేయబడిన బల్బు వరకు గల విద్యుత్ బల్బులకు 100 సంఖ్య లను గుర్తించ వలెను. అనగా క్రింది నుండి పైకి ఎర్త్ ఇవ్వ బడిన తీగలను 1 నుండి 100 నెంబర్లు గుర్తిస్తూ విద్యుత్ బల్బులకు సంధానము చేయబడవలెను.



జియోస్కోపు సూక్ష్మ నిర్మాణము

ఇపుడు బావిలో 25 మీటర్ల లోతున నీరు ఉందనుకొందాము. అనగా బావిలో 1 నుండి 75 మీటర్ల వరకు నీరు ఉందన్న మాట. ఇపుడు ఏమి జరుగుతుందో ఊహించండి. విద్యుత్, బల్బుల గుండా ప్రయాణించి భూమిలోకి ఇవ్వబడిన ఎర్త్‌ల గుండా భూమిలోకి పోతుంది. ఎందుచేతనంటే 75 మీటర్ల వరకు యివ్వబడిన ఎర్త్‌లు నీటిలో మునిగి యుండి విద్యుత్‌వలయము పూర్తి అవటానికి వీలును కలిగి ఉంటాయి. అందువల్ల చాంబర్‌లో గల 1 నుండి 75 వరకు గల విద్యుత్ బల్బులు వెలుగును ఇందువల్ల ఆ బావిలో నీటిమట్టం క్రింది నుండి పైకి 75 మీటర్ల వరకు ఉందని తెలుసుకోవచ్చు. లేదా భూమ్యుపరి తలాన్నుండి 25 మీటర్ల లోతున నీరు ఉందని తెలుసుకోవచ్చు.

ఇదే విధముగా క్రింది నుండి పైకి గల 75 నుండి 100 మీటర్ల వరకు (అనగా పైనున్న 25 మీటర్ల) తీగలకు ఇవ్వబడిన ఎర్త్‌లు నీటిలో మునిగి యుండని కారణంగా విద్యుత్ వలయం పూర్తి కాదు. అందుచేత ఈ బల్బులు వెలగవు. ఇందువల్ల కూడా బావిలో 25 మీటర్ల క్రిందుగా నీరు ఉందని తెలుసుకోవచ్చు.

అయితే ఒక వేళ ఏదైనా బావిలోని నీటిమట్టం, క్రింది నుండి పైకి 10 మీటర్లకు పడిపోయిందే అనుకొందాము. ఇందువల్ల చాంబర్‌లోగల విద్యుత్ బల్బుల సూచికలో 1 నుండి 10 వరకు నెంబరు గల బల్బులే వెలుగుతాయి. 11 నుండి 100 వరకు నెంబరు గల బల్బులకు సంబంధించిన ఎర్త్‌లకు నీరు ఇంకి పోవడం వల్ల విద్యుత్‌ను భూమిలోకి ప్రవహించనీయవు. అందువల్ల విద్యుత్

శక్తులు కూడా భూమి యొక్క పొరలలో సర్దుబాట్లు జరగడానికి కారణ మౌతాయి.

ఇలా అనేక కారణాలవల్ల భూమి పై పొరలలో జరిగే సర్దుబాట్ల వల్ల జరిగే అలజడి కంపనాలుగా భూ ఉపరితల భాగానికి చేరుకుంటుంది. అందువల్ల భూమి పొరల్లో ఎక్కడ ఈ రకమైన అలజడి వచ్చి నప్పటికీ ఈ కంపనాల వల్ల భూమి ఉధృతంగా కంపిస్తుంది. భూగర్భంలోని సర్దుబాటు కొన్ని సెంటీమీటర్లు ఉన్నప్పటికీ ఆ అలజడి వల్ల జన్మించే కంపనాల వల్ల భూమి కంపించే స్థాయి అతి తీవ్రంగానే యుంటుంది.

భూకంపాలలో అత్యధిక భాగం భూమి అడుగు పొరలలో కలిగిన జిసుకుడు వల్ల ఏర్పడినవే. ఈ జిసుకుడు - ప్రతిబలం, వికృతుల ఫలితముగా కలిగినదని తెలియ వస్తుంది. ఈ విధంగా భూమి పొరలలో కలిగే సర్దుబాట్లవల్ల జన్మించిన కంపనాలు సుదూర ప్రాంతాలకు ప్రయాణిస్తూ భూమిని కంపింప చేస్తాయి. నిజానికి ఒక పెద్ద భూకంపము రావటానికి కొద్ది గంటల ముందు మనం గ్రహించలేనంతటి సూక్ష్మ కంపనాలు పుట్టును. ఈ చిన్నవైన కంపనాల తాకిడికి భూమిలోని మట్టి మరియు నీటి అణువుల యందు ఉన్న రేడాన్ హైడ్రోజన్ మొదలగు వాయువులు విడగొట్టబడతాయి. ఆ విధముగా భూకంపము వచ్చే ముందు వచ్చేటి చిన్నవైన భూప్రకంపనాలకు భూమి లోపల మట్టి, నీరు మొదలగు వాటి యందు ఉన్న రేడాన్, హైడ్రోజన్ మొదలగునవిగా విడుదలైన వాయువులు, బావి వైపుగా ప్రయాణిస్తున్న లేదా ప్రవిస్తున్న భూగర్భజల పొరలగుండా బావి యొద్దకు చేరుతాయి. బావిని చేరిన ఆ వాయువులు బావిగుండా భూమ్యుపరితలానికి చేరి, బావిపైన లేదా బావి ప్రక్కనే యున్న గదిని దట్టంగా ఆక్రమించుకుంటాయి.

ఇందువల్ల సాధారణ వాయువుల యొద్ద మనము సర్వసాధారణంగా చూసేటి గది రంగు, పై వాయువులు గదిని ఆక్రమించుకొన్నప్పుడు భిన్నమైన రంగులో కనిపిస్తుంది. రాడాన్ మొదలగు వాయువులు గది నిండనపుడు, గది రంగు నీలి మిశ్రమమైన తెలుపు రంగులో కనిపిస్తుంది. దీనిని బట్టి భూకంపం రాకను ఊహించుకోవచ్చు. గది రంగు ప్రతీ రోజూ ఉండే గది రంగు కన్నా భిన్నంగా యున్నప్పుడు సుమారు 12 గంటల నుండి 24 గంటలలోగా భూకంపము రాబోతుందని పరిశీలకులు గ్రహించాలి.

అదే విధంగా బావిలోని నీటి మట్టం హెచ్చు తగ్గులను పరిశీలకుడు గమనిస్తూ యుండాలి. ఒక వేళ ఎప్పుడైనా బావిలోని నీటి మట్టం ఆకస్మాత్తుగా తగ్గి పోయి, నీరు పూర్తిగా ఇంకి పోయిన పక్షంలో భూకంపము అదే ప్రదేశంలో వస్తుందని పరిశీలకులు గ్రహించాలి. ఇదెలా యంటే ఒక ప్రదేశములో నున్న భూమి యందలి పొరలలో సర్దుబాటు జరిగిందనుకొందాం. అనగా అక్కడ భూమి క్రింది పొరల వైపుగా కొంచెం దిగబడుతుందను కొందాము. ఇలా భూమి క్రిందికి దిగబడుతూ యుండే, అదే ప్రదేశంలో భూమిపైనున్న బావియందు ఉన్న నీరు క్రిందికి వెళ్ళి పోతుంది. ఎందుచేతనంటే క్రిందకు జారి పోయిన భూపొర ప్రదేశాన్ని భర్తీ చేయుటానికి లేదా ఆ స్థలాన్ని ఆక్రమించటానికి ఆ ప్రాంతములోని భూమిలో యున్న భూగర్భ జలమంతా, క్రిందికి జారిన భూమి యొక్క ఖాళీ ప్రదేశంలోకి సర్దుకుంటుంది కదా! ఇందువల్ల భూకంపకేంద్ర బిందువు, అనగా భూకంపం పుట్టే ప్రదేశంలో, అనగా భూమి పొరలలో సర్దుబాటు జరిగిన ప్రదేశంలోన భూమిపై యున్న బావులయందు ఉన్న నీటి మట్టం ఆకస్మాత్తుగా తగ్గిపోవటం తరువాత నీరు పూర్తిగా ఇంకి పోవటం కూడా జరుగు తుంది.

ఈ విధంగా జియోస్కోపు యొక్క సిద్ధాంతము ప్రకారము బావిలోని నీరు ఆకస్మాత్తుగా ఇంకిపోయిన పక్షంలో అదే ప్రదేశంలో భూకంపము వస్తుందని, ఆ ప్రదేశములోని భూమి పొరలు క్రిందకి దిగిపోవటం వల్ల ఇది సంభవిస్తుందని పరిశీలకుడు గ్రహించాలి.

మరియు కొన్ని సమయాలందు బావి నీటి మట్టం ఆకస్మాత్తుగా పెరిగి (బావిపై నుండి నీరు పొంగి పొరలి వస్తూ యుంటే కూడా) భూకంపం వస్తాయుందని పరిశీలకుడు గుర్తించాలి. ఇదెలా యంటే ఒక ప్రదేశములోని భూమిలోని పొరలు సర్దుబాటు జరిగి, అక్కడి భూమి కొంచెం దిగజారిందను కొందాము. అందువల్ల ఆ భూపొరల క్రిందుగా యున్న భూగర్భజలంపై వత్తిడి కలుగ చేయబడుతుంది. ఆ నీరు భూమి క్రుంగే ప్రాంతానికి చుట్టుపైపులా నెట్టబడుతుంది. ఆ విధముగా భూమిలో పొరలు క్రిందికి దిగజారిన ప్రాంతములోని నీరు ఆ ప్రాంతము నుండి వత్తిడితో దూరంగా ప్రయాణించటం వల్ల ఆ దూరప్రాంతాలలో యున్న బావుల యందు నీరు అధికంగా వచ్చి చేరటంతో, ఆ బావుల యందలి నీటి మట్టం ఆకస్మాత్తుగా హెచ్చటం ప్రారంభిస్తుంది.

ఇందువల్ల బావుల యందలి నీటి మట్టం హెచ్చితే, భూమి దిగజారుతున్న ప్రాంతానికి చుట్టు ప్రక్కల యున్నామని పరిశీలకుడు గ్రహించాలి. అక్కడి భూమి పొరలు క్రిందికి దిగబడుతున్నాయనియు, ఆ భూమి పొరల అడుగు భాగాన యున్న నీరు వత్తిడికి గురై మన జియోస్కోపు యొక్క బావిలోకి వచ్చి చేరిందని పరిశీలకుడు గ్రహించాలి.

ఈ విధంగా బావిలోని నీటిమట్టం ఆకస్మాత్తుగా తగ్గిన భూకంపం పుట్టే ప్రదేశముపైనే యున్నామనియు బావిలోని నీటిమట్టం ఆకస్మాత్తుగా హెచ్చితే భూకంప ప్రాంతానికి దగ్గరగా యున్నామనియు అర్థం చేసుకోవాలి.

## సూక్ష్మనిర్మాణ పద్ధతి

ఆధునిక పద్ధతిలో జియోస్కోపును నిర్మిస్తూ అందులో 'భూగర్భ వాయు పరిశీలనా వ్యవస్థ', భూగర్భ జలపరిశీలనా వ్యవస్థ,

వలయం తెగిపోయి బల్బులు వెలగటం ఆగిపోతాయి. కాబట్టి చాంబర్‌లో గల విద్యుత్ బల్బుల శ్రేణిలో 1 నుండి 10వ నెంబరు గల బల్బులు మాత్రమే వెలుగును 11 నుండి 100 వ నెంబరు వరకు గల బల్బులు వెలగవు. దీనిని బట్టి భూగర్భంలోని నీరు 90 మీటర్ల లోతుకు పడిపోయిందని గమనించవచ్చు.

ఈ విధమైన ఎలక్ట్రానిక్ వ్యవస్థ వల్ల భూగర్భంలోని నీటిమట్టం యొక్క హెచ్చు తగ్గులను గుర్తించవచ్చు. భూగర్భంలోని నీటి మట్టం యొక్క హెచ్చుతగ్గులు భూకంపం రాకను సూచించేవిగా ముందు వివరించాను కదా! భూగర్భంలోని నీటిమట్టం అకస్మాత్తుగా పడిపోతే భూకంప కేంద్రము వద్దనే యున్నామనియు, నీటి మట్టం హెచ్చితే భూకంపకేంద్రానికి దూరంగాయున్నామనియు భావించవచ్చు.

పైన వివరించిన ఎలక్ట్రానిక్ వ్యవస్థ ఉదాహరణ మాత్రమే. ఇటువంటి అనేక ఎలక్ట్రానిక్ వ్యవస్థలను జియోస్కోపులో అమర్చి, భూగర్భంలో పుట్టే ప్రకంపనాలను, ఇతర మార్పులను పసిగట్టవచ్చు.

## భూగర్భ జల పరిశీలనా వ్యవస్థ

జియోస్కోపు ద్వారా భూగర్భం లోని నీటిని భౌతిక రసాయనిక పరిశీలనలకు గురి చేసి భూకంపాల రాకను గుర్తించవచ్చు. ఉదాహరణకు భూకంపము వచ్చే ముందు భూగర్భంలో లభించే నీటిలో రాడాన్ వాయువు ఎక్కువగా కలిగి యుంటుంది. కాబట్టి ఆ నీటిలో రాడాన్ వాయువు ఎక్కువగా కలిగియుంటే కూడా భూకంపం రాకను సూచించటమే ఇటువంటి రసాయనిక పరీక్షలు చేసి కూడా భూకంపం రాకను గుర్తించవచ్చు.

## భూగర్భ వాయు పరిశీలనా వ్యవస్థ

జియోస్కోపు ద్వారా భూగర్భం నుండి వెలవడే వాయువులను పరిశీలించి భూకంపాల రాకను గుర్తించవచ్చు. భూకంపం వచ్చే ముందే రాడాన్ మొదలగు వాయువులు అధిక శాతంలో విడుదలగును. వీటిని జియోస్కోపులో అమర్చిన కాంతి తెరలందు పట్టి భూకంపాల రాకను ఊహించవచ్చు. ఉదాహరణకు ముందు పేర్కొనబడిన విధంగా తెల్లటి సున్నం వేయించినట్టి గదిలోని కాంతి రంగును బట్టి భూకంపాన్ని ఊహించవచ్చు. దీనికై జియోస్కోపు పరిశీలనా శాలయందే ఒక గదిని నిర్మించాలి. అందులో గోడలకు తెల్లటి సున్నం వేయించండి. జియోస్కోపు బావిలో నుండి వచ్చే వాయువులు ఆ గదిలోకి పోయే ఏర్పాటు చేయుండి. ఆ గదిలోనే ఒక సాధారణ విద్యుత్ బల్బును పెట్టండి.

సాధారణ పరిస్థితుల యందు బల్బు కాంతిలో గది వర్ణం ఎరుపు, పసుపు మిశ్రితమైన తెల్లని కాంతిలో కనిపిస్తుంది. అయితే భూకంపం వచ్చే ముందు గది రంగు నీలి మిశ్రమమైన తెల్లని కాంతిలో వెల వెల బోతున్నట్టు కనిపిస్తుంది. ఇలా గది రంగు మారటాన్ని మీరు గమనించిన 12 గంటల నుండి 18 గంటల లోగా భూకంపము వచ్చి తీరుతుంది.

ఇదేలా సంభవము? భూకంపము వచ్చే ముందు భూమిలో అనేక సూక్ష్మ ప్రకంపనాలు బయలుదేరును. అవి భూగర్భ పొరలలో యున్న రాడాన్ మరియు హైడ్రోజన్ మొదలగు వాయువులను కదిలిస్తాయి. అలా కదిలింపబడి వెలువడిన రాడాన్ మొదలగు వాయువులు బావి వైపుకు ప్రవహిస్తున్న నీటి పొరల గుండా ప్రయాణించి బావి ముఖ ద్వారం వద్దకు చేరును. బావి నుండి అవి తెల్లటి సున్నం వేయించిన గదిని చేరి గదిని నిండును.

అట్టి పరిస్థితిలో సాధారణ వాయువులు నిండిన గదిలో సాధారణ కాంతితో ప్రకాశించే గది రంగు, పై రాడాన్ వాయువులతో నిండినప్పుడు నీలిరంగులో ప్రకాశించును. ఈ విధమైన వర్ణ వ్యత్యాసము ద్వారా భూకంపము యొక్క రాకను కనిపెట్టవచ్చు.

ఇదే పద్ధతి గాకుండా అనేక ఇతర మార్గాల ద్వారా కూడా భూమిలో నుండి వచ్చే వాయువులను పరీక్షించి, అందులో రాడాన్ వాయువు అధిక శాతంలో ఉందని గుర్తిస్తే భూకంపాన్ని ముందుగానే కనిపెట్టవచ్చు.

ఇది నేను రూపకల్పన చేసిన "జియోస్కోపు" యొక్క సంక్షిప్త వివరణ. దీని యందు అనేక మార్పులు చేర్పులు చేసి శక్తివంతమైన, సునిశితమైన జియోస్కోపును రూపొందించు కోవచ్చు.

**అభిప్రాయాలు తెలియజేయండి**

ఆంధ్ర ప్రదేశ్ పత్రికలో ప్రచురితమవుతున్న వ్యాసాలు, గేయాలు, ఇతర అంశాలపై మీ అభిప్రాయాలను ఈ క్రింది చిరునామాకు తెలియజేయండి.

సంపాదకుడు
ఆంధ్ర ప్రదేశ్
సమాచార, పౌర సంబంధాల శాఖ
సమాచార భవన్, ఎ.సి. గార్డ్స్,
హైదరాబాదు – 500 028.

# జియోస్కోపు

ఇది భూగర్భానికి మరియు పరిశోధనాశాలకు మధ్యగా ఒక యాంత్రిక వ్యవస్థ ద్వారా సంబంధము ఏర్పరచి భూగర్భ సంబంధిత మార్పులను ముందుగా తెలుసుకొనుటకు 1980లో నాచే ప్రతిపాదించబడిన నమూనా. దీనిని స్థూల పద్ధతి, సూక్ష్మ పద్ధతి మరియు గృహ నిర్మాణ పద్ధతి అనే మూడు రకాలుగా విభజించవచ్చు. ఇపుడు స్థూల పద్ధతిని గూర్చి తెలుసుకొందాము.

[illegible]

[illegible]

[illegible]



63

INSTRUMENT

# GEOSCOPE

G.R. Irlapati

*A model established inbetween under ground and observatory with the help of a mechanical system, proposed for detecting geological changes in advance. This can be divided in three systems as macro-system, micro-system and home made-system now let in know about the macro-system.*

Its construction is that construct a room over a well. Wash the inner walls of the room with white lime. Fix an ordinary electric bulb in the room.

Its performance as that observe the colour of the light in the room daily. When the bulb glows. The light in the room generally appears reddish yellow in white colour. But just before occuring of an earthquake the room light turns in blue in colour.

Its principle is that due to other planets effect and some other geological reasons the changes are induced in the geosphere, that will cause earth quakes. When it occurs, the relavant causes in its occurance bring out minor quakes andsignificant changes in the surrounding epi-centres. Helium, Hydrogen, carbon-di-oxide, radon gases from soil and water are released due to the aforesaid changes which enter in the well water through the fountains. When these gases occupy the room above the well, the light in the room is turned blue in colour since the room light is scattered by the molecules of the gases like Hydrogen etc. in the room which we see as a blue and violet of the room.

We can make many more modifications thus bringing many more improvements in the Geoscope.



-87-

सं०
भारत सरकार
भारत मौसम विज्ञान विभाग
मौसम विज्ञान के महानिदेशक का कार्यालय
मौसम भवन, लोदी रोड
नई दिल्ली-११०००३
तार का पता :
महामौसम, नई दिल्ली

NO. NA-153
GOVERNMENT OF INDIA
INDIA METEOROLOGICAL DEPARTMENT
OFFICE OF THE
DIRECTOR GENERAL OF METEOROLOGY
MAUSAM BHAVAN, LODI ROAD,
NEW DELHI-110003
Telegraphic Address:
DIRGENMET, NEW DELHI

दिनांक/Date Nov..........199619

To

Shri Gangadhar Rao Irlapati,
C/o K. Chiranjeevi,
H.No. 28-3, Saibabanagar,
Judimetta,
Hyderabad.

Subject:- Request for forwarding the copies of representation to President of India and other VVIP.

Sir,

Kindly refer to your letter dated September 12, 1996 addressed to the Secretary, Lok Sabha Secretariat, Parliament House, New Delhi on the subject quoted above.

In this connection, you are requested to kindly refer our earlier letters of even number dated 8.6.95 and 8.1.96 in which you were advised suitably for your weather prediction device and recruitment in the Central Government establishment as well. You may proceed accordingly in your future action.

Yours faithfully,

28/11/96

(S.C. GOYAL)
Director
for Director General of Meteorology

29

- 35 -

From:

The Director,
U.P.State Observatory,
Manora Peak,
Naini Tal.

To,

Mr. G.R.IRLAPATI,
H.No. 5-30-4/I,
Sai Baba Nagar,
IDA, Jeedimelta,
Hydrabad-500 055

No. 0/ 1707 /Misc Date 21 Oct., 2000

Dear Irlapati,

Your letter dated NIL was received on 10-10-2000. As regards my comments on your paper entitted "A NEW HYPOTHETICAL MODEL OF COSMOLOGY", I can only submit that till date no theory exists which can explain both Microscopic as well as Macrocospic universe. To me your hypothesis appears to be your efforts in that direction. I appreciate your endeavour. Keep it up.

Yours,

( B.S.Rautela )
Assistant Astronomer
for Director

c:\a\rk\irlapati

సోమవారం జనవరి 29, 2001

ఈనా

# భూకంపాల రాకను పసిగట్టవచ్చు!

(న్యూస్‌టుడే, హైదరాబాద్)

తీవ్ర విధ్వంసానికి హేతువవుతున్న భూకంపాల రాకను ముందే తెలుసుకునే దిశలో ప్రతి ప్రయత్నమూ అపురూపమే. ప్రతి ప్రయోగమూ ప్రోత్సహించటానికి అర్హమే. కానీ వాటి రాకను పసిగట్టే శాస్త్రం మాటేమిటోగానీ భూ ప్రకంపనలకు ఇవే కారణాలంటూ తెలిపే శాస్త్రీయ విధానాలు ఇప్పటికీ లేవు. భూకంపాల రాకను కాస్త ముందుగా కొన్ని జంతువులు అసాధారణంగా వ్యవహరిస్తున్నాయని అందరూ అంగీకరిస్తున్నదే. మనిషికి తెలిసిన సైన్స్‌కు ఇంకా అందని వాటి 'సెన్స్' పూర్తిగా కాకపోయినా కొద్దిగా భూ ప్రకంపనలను పసిగడుతున్నాయి. కొన్నిసార్లు చిన్నచిన్న ప్రయత్నాలు, ప్రయోగాలే పెద్ద ఆవిష్కరణలకు దారితీస్తాయి. ఈ పరిస్థితుల్లో భూకంపాల రాకను 12 నుంచి 18 గంటల ముందుగానే హెచ్చరించగల 'జియోస్కోప్'ను మన రాష్ట్రానికే చెందిన ఒర్రపాటి గంగాధర్‌రావు రూపకల్పన చేశానంటున్నారు. భూగర్భంలోని రాతిపొరల కదలికలవల్ల ప్రకంపనాలు సంభవిస్తాయనేది అందరూ చెబుతున్నదే. అయితే వాటిపై ఒత్తిడికి కారణాలపైన, ప్రకంపనల కన్నా ముందే కనిపించే 'ప్రమాద సూచిక'లపైన మాత్రం అందరిలోనూ భిన్నాభిప్రాయాలున్నాయి. గ్రహాల ఆకర్షణ, వికర్షణల వల్ల భూమిపై కొంత ప్రభావం ఉంటుందని, అలాగే గ్రహాలూ కొంతమేరకు కారణాలవుతాయనీ కొందరి భావన. టెక్టానిక్స్, విస్తృత విడిగా బోర్లు, నీటివాడకంవల్ల కృత్రిమంగా ఒత్తిడి పెరిగి భూపొరలు కదులుతుంటాయనేది ఇంకో వాదన. కారణాలేమైనా భూకంపాలు వచ్చే ముందు అకస్మాత్తుగా భూగర్భ జలాల్లో అసాధారణంగా తగ్గుదలగానీ, పెరుగుదలగానీ ఉంటాయని పరిశీలకులు అంగీకరిస్తున్నారు. సరిగ్గా ఈ అంశాన్ని ఆధారం చేసుకుని జియోస్కోప్ రూపకల్పన జరిగిందంటున్నారు ఒర్రపాటి. దానికితోడు ఒత్తిడి కారణంగా భూగర్భంలోని మట్టి, నీటి అణువుల్లోని రేడాన్, హైడ్రోజన్ వాయువులు విడివడి పైకి వస్తాయని జియోస్కోప్ రూపకర్త అంచనా వేశారు. దీంతో ప్రకంపనల రాకను ఎంత ఖచ్చితంగా అంచనా వేస్తామనే సందిగ్ధాన్ని పక్కనబెడితే దాన్ని శాస్త్రపరీక్షకైనా పెట్టడానికి సీఎస్ఐఆర్ గానీ, ఎన్‌జీఆర్ఐ గానీ సిద్ధపడలేదు. అన్వేషణ క్రమంలో ప్రతి ఆలోచననూ స్వాగతించి, శాస్త్రీయంగా పరిశీలించాలనే స్ఫూర్తికి ఇది భిన్నం. 1980 ప్రాంతంలో దానికి రూపకల్పన జరిగితే, 1986లో ఎంపీ ఏజేవీబీఎం రావు కేంద్ర మంత్రికి దీన్ని వివరించి మరింత శాస్త్రీయంగా అభివృద్ధిపరచాలని కోరారు. 1988లో అప్పటి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి కె.ఆర్.నారాయణన్ కూడా సిఫారసు చేశారు.

1989లో ఒర్రపాటి తన నివేదికను సీఎస్ఐఆర్‌కు సమర్పించారు. 1989లోనే రాష్ట్ర హైకోర్టు కూడా కేంద్ర వైజ్ఞానికశాఖ, సీఎస్ఐఆర్, ఎన్‌జీఆర్ఐకి జియోస్కోప్ ఆవిష్కర్త విషయాన్ని పరిశీలించాలని సూచించింది. 1991లో వాతావరణశాఖ కాస్త శ్రద్ధ కనబర్చినా తరువాత అందరూ దాన్ని మరిచిపోయారు. నీటి ఊట బాగా ఉండే ఒక బావిపై గదిని నిర్మించాలి. అందులో మామూలు కరెంట్ బల్బును ఉంచాలి. భూకంపాల రాకకు ముందే నీటిమట్టం తగ్గిపోయినా, పెరిగినా కనిపెట్టవచ్చునేది ఒక సూచన. అలాగే పరిశీలన గదిలో బల్బు వెలుతురు వెలిసిపోతున్న నీలి, తెలుపు రంగులోకి మారుతుందని ఇంకో సూచన. భూకంపానికి ముందే వెలువడే రేడాన్ వాయువులు గదిలోకి చేరి వెలుతురు రంగు మారుతుందని ఒర్రపాటి పరిశీలన. దీనికి ఆధునిక విజ్ఞానం సాయంతో జల, వాయు పరిశీలక వ్యవస్థలను, భూగర్భంలో సూక్ష్మ కదలికలను రికార్డు చేయగల ఎలక్ట్రానిక్ వ్యవస్థనూ 'జియోస్కోప్'కు జోడించగలిగితే మంచి ఫలితాలు ఉంటాయని ఒర్రపాటి సూచించారు. ఆయన పరిశీలన, ప్రతిపాదనలకు శాస్త్రీయ ప్రామాణికత ఎంతనే కోణం మంచిగాకుండా భూభౌతిక, వాతావరణ పరిశోధన సంస్థలు ఆ ప్రతిపాదనం నుంచి తమ పరిశోధనలకు ఒక్క అంశాన్నైనా ఆధారంగా తీసుకున్నాయా అనేది సందేహమే. తరువాత కాలంలో ఏ శాస్త్రసంస్థా దీన్ని పట్టించుకోలేదు. వెరసి ఇప్పటికీ భూకంపాల రాకను కనిపెట్టడం అసాధ్యంగానే ఉండిపోయింది. నిజమో అబద్ధమోగానీ... ఇప్పటికీ భూకంపాల రాకపై హెచ్చరించేది మూగజీవాలు, గ్రహసంచారవేత్తలూ, జోస్యాలు మాత్రమే..!

విషాద దృశ్యాలు చూసి

34

Prof. L. K. SINGH
HEAD, PHYSICS & ELECTRO.
Dr. R.M.L. AVADH UNIV.
FAIZABAD
224001

# ॉ० राममनोहर लोहिया अवध विश्वविद्यालय
## फैजाबाद

05278-45230

दूरभाष : 814230
812957
813386
फैक्स संख्या : 0527/814230

:लो० वि०/ Phys/24/ 12-10/2000

दिनांक 5/10/2000

Dear Mr. IRLAPATI,

I received your letter and manuscript of your hypothetical model on cosmology. I congratulate you for your great effort and I wish you a successful future. I went through the manuscript and found it very nice and praiseworthy.

My wishes are with you.

Thanks.

Sincerely yours

L. K. Singh

Professor G. D. Baruah,
37
**DEPARTMENT OF PHYSICS**
DIBRUGARH UNIVERSITY
DIBRUGARH - 786 004 ( INDIA )

Telephone : ( 0373 ) - ( 70224 )
Fax : ( 0373 ) - ( 70323 )
R (0373) - 7065

*Ref. No.* ..................... *Date* .....................

Aug 28, 2000

G. R. IRLAPATI,
H. No. 5-30-4/I,
Sai Baba Nagar, I.D.A. Jeedimetla,
Hyderabad – 500 055.

Dear Iralapati,

Received your recent letter (dated nil) addressed to me and to my research student and also your proposed hypothesis regarding the external universe. I have noted with pleasure that you have also invented some devices for predicting natural events like cyclones, earthquakes etc. Your efforts are praise-worthy. After all we have to do something for the benefit of mankind.

As regards your hypothesis many things should be elaborated. Recent developments in astrophysics etc. should be taken into consideration. It is true that even persons like Narlikar has some reservation about the big bang theory. Even some nobel laureate like Townes are talking about what happened before big bang etc. So you can also appreciate that we have also limitation. Please continue with your efforts.

Yours sincerely
G. D. Baruah

President
Section of Physics
85th Indian Science Congress
HYDERABAD

36

**Vikram University**

UJJAIN 456 010, INDIA

Dr. Sanjay K. Ghosh
Professor
School of Studies in Physics

Tel office : 91-734-551222
Residence : 91-734-551971
Fax : 91-734-552076

e-mail: drsanjayghosh@hotmail.com

12-7-2000

Shri G. R. Irlapati
C/O Shri K. Chiranjeevi
H. No. 28-29
Saibabanagar, Jeedimetla
Hyderabad-5

Dear Shri Irlapati,

Received your letter along with a copy of your proposed hypothetical model of cosmology. You have requested me to make comments on it. I have gone through your model and found that you have quite systematically developed your logic.

With regards,

Yours sincerely,

(Sanjay K. Ghosh)

Residence : 137, Agrasen Nagar, Mangal Colony, UJJAIN 456 010, INDIA

belong to one another. **

# THE ENDURING MYSTERY OF THE COSMOS

- Gangadhar Rao, Hyd.

G.R. Irlapati is one of the unfortunate scientist who has broken the mystery of the cosmos. According to his hypothetical model of cosmology. A cos mos is made up of some similar universes in infinite number embeded one in each other extended in ascending and descending order.

To explain and justify this theory there are three universes so far known to us. The world seen around our earth is one of them proposed as geo universe. The other is atom present in several forms from Hydrogen to Uranium is other universe proposed as atomic universe. The practice related to energy present in several forms such as photon etc is also another universe proposed as energy-universe. These three are separate individual and gigantic universes having the similar structure and properties embeded one in each other extended in ascending and descending order.**

May 2002 Viswa

-15-

60

# Geoscope Project

## National Geoscope Forecasting system

G.R. Irlapati

Many extensive researches were conducted on the National Geoscopic forewarning system to detect the geological changes in advance. In this system, there should be established three level centres i.e., Local geoscope centre, Regional geoscopic centre and National geoscopic centre for maintaining the system in a co-ordinated manner.

### Local Geoscopic Centre

One or more required number of Geoscopes and observation personnel should be established in the expected earthquake zones. The observation personnel in the respective geoscopes should watch the onset of earth quakes day and night.

### Regional Geoscopic Centre

There should be established a Regional geoscopic centre at every expected quake zone to co-ordinate and codify the information supplied by the Local geoscopic centres of the zone.

### Central Geoscopic Centre

There should be established a national Geoscopic centre to co-ordinate and codify the information supplied by the Regional geoscopic centres from all over India in a co-ordinated manner.

### Performance

Whenever a Local geoscopic centre sends warning about the onset of Earth quakes, the observation personnel should immediately send the information to its Regional geoscopic centre. The Regional geoscopic centre should analyse the information and send it to the National geoscopic centre. The National geoscopic centre analyses the information supplied by the Local geoscopic centres and Regional geoscopic centres and estimates the epicentre, time, area, affected urban places etc., details of the impending earth quake and send to the authorities, and media and warnings to be issued in advance to take precautions.

I am now presenting the cheapest, most efficient, interesting, easiest and feasible device for immediate implementation.

### Macro-Geoscope

This is a simple construction involving little expenditure. A deep well having suitable width and depth has to be dug. Construct a room over the well. Wash the inner walls of the room with white lime. Fix an ordinary electric bulb in the room.

### Home-made Geoscope

This construction involves no expenditure. Even students, children and science enthusiasts can make the home-made geoscope and detect the earth-quakes 24 to 48 hrs in advance. By making certain changes and alterations, the house having a well can be converted into a geoscope i.e., wash the inner walls of the house with white lime. Fix ordinary electric bulbs in the room.

### Performance

Observe the colour of the room lighting daily. When the bulb glows, the light in room generally appears white in colour. But before the occurrence of an earth-quake, the room lighting turns blue in colour. The onset of earth-quake can be guessed by this "seismic luminescence emission"

### Principle

Due to stress of continental plates and some other local reasons like dams, etc., on a place where there are favourable chances for earth-quake to occur, the pressure is induced in the underground. As a result, there is a steady rise in the pressure around the focus. Because of the large disparity in the magnitude of energies involved, gas anomalies such as (a) Helium emission (b) chemicoseismic anomalies of sulphur, calcium, nitrogen etc., chemical compounds (c) seismic atomic radiations of radio active minerals compounds show up much earlier even at large distances from the epi-centre which enter the well through underground springs. These gas anomalies occupy the room in this manner, emit radiation which gives blue colour (sometimes red) to the room.

### Micro-geoscope model

Micro-geoscope model is an elaborate construction. For this model a bore-well having suitable width and depth has to be dug. An observatory having the most modern high-technological research facilities has to be constructed on that well. Most modern mechanical systems like electronic, physical and chemical sensors and apparatus to recognise the rise and fall of the underground water, micro-vibrations and waves generated underground, the differences in pressure, temperature and other seismic activities should be inserted into the underground and linked with the concerned research analysing departments of the observatory that is above the wall to observe the seismic changes taking place underground. The result of research on earth-quakes like Richter scale etc., also should be set up in the geoscope. This means relative results of past, present and future should be interposed, co-ordinated and constantly developed. We can make many more changes thus bringing many more developments in the geoscope.

5-30-4/1, Saibaba Nagar,
Jeedimetla, Hyderabad 500 055.

Phillip Morris has the value of "adult choice" with which many may not agree. The Strength of the belief of the Phillip Morris employees sets them apart from the rest. This is where leadership comes in. It has to inculcate these values in the rank and file of the system. The capability of resilience is neither ethically good or bad. It is the capacity to be robust under conditions of stress and strain. Values are more important for organizations than having only resilient employees on the payroll. If resilient employees interpret reality in various ways then the very survival of the organization will be threatened. As the weakness of the organization becomes apparent the very resilient employees are likely to jettison it for their own survival.

The third capability is to improvise a solution to a problem without proper or adequate tools or materials. The CEO of UPS expresses this well when he says: "We tell our employees to get the job done. If that means they need to improvise, they improvise. Otherwise we couldn't just do what we do everyday. Just think what can go wrong: a busted traffic light, a flat tyre, a bridge washed out. If a storm hits Louisville tonight, a group of people will sit together and discuss how to handle the problem. Nobody tells them to do that. They come together because it is our tradition to do so." Rules and regulations that make some companies appear less creative may actually make them more resilient in times of crisis.

Resilient companies face reality with staunchness, make meaning out of hardship and improvise solutions. Others do not.

# A HYPOTHETICAL MODEL OF COSMOLOGY

G.R.IRLAPATI
H.No.5-30-4/1, SAIBABANAGAR JEEDIMETLA, HYDERABAD-55

According to the model of cosmology is evolved the cosmosis infinite. It is made up of some similar universes in infinite number embedded one in each other extended in ascending and descending order.

Accordingly, there are three Universes so far known to us. The world seen around our earth is one of them named as Geo-Universe. The second one is atom present in several forms such as Hydrogen to uranium etc, is the other Universe named as Atomic-Universe. The particle related to energy present in several forms such as light "photon" etc. is also another universe named as Energy-Universe. These three are individual and gigantic universes having a similar structure and properties.

